ప్రజాశక్తి
ఆదివారం 22 అక్టోబర్ 2023
5
శ్రీ సత్యసాయి

శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ కార్యాలయంలోని అమరవీరుల స్తూపం వద్ద అమరవీరులకు నివాళులు అర్పిస్తున్న ఎస్పీ మాధవరెడ్డి

పేదల భూములపై పెద్దల కన్ను..!

పరాధీనంలో 13648.63 ఎకరాలు

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

జిల్లాలో వేలాది ఎకరాల అసైన్డు భూములు పెద్దల చేతుల్లోకి వెళ్లిపోయాయి. దళితులు, మైనార్టీలు, వెనుకబడిన వర్గాలకు చెందిన భూములను భయపెట్టి, ప్రలోభపెట్టి, ఆశ చూపి విలువైన భూములను తమ వశం చేసుకున్నారు. ఇప్పుడు వీటికి చట్టబద్ధం చేసే దిశగా ప్రభుత్వ చర్యలుంటున్నాయన్న విమర్శలూ వ్యక్తమవుతున్నాయి. 20 ఏళ్ల క్రితం అసైన్డు చేసిన భూములకు భూ హక్కులు కల్పించే పేరుతో దీనికి తెరలేపినట్లు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది జులై 27వ తేదీన అసైన్డు ల్యాండ్స్ సవరణ ఆర్డినెన్సును తీసుకొచ్చింది. దీని ప్రకారం 2002 జులై 31 కంటే ముందు అసైన్డు చేయబడిన భూములపై ఇదివరకున్న ఆంక్షలను ఎత్తివేస్తారు. దీనిపై సర్వేలు కొనసాగుతున్నాయి.

పరాధీనంలో 13648.63 ఎకరాలు

అనంతపురం జిల్లా పరిధిలో 222902.05 లక్షల ఎకరాలు అసైన్డు చేసిన భూమి ఉంది. 78040 మందికి అసైన్డు చేశారు. ఇందులో అనంతపురం రెవెన్యూ డివిజన్ పరిధిలో 55298.86 ఎకరాల అసైన్డు చేయగా 6067.52 ఎకరాలు అసైనీల వద్ద కాకుండా ఇతరుల వద్ద ఉండటం గమనార్హం. గుంతకల్లు డివిజన్ పరిధిలో 42550.65 ఎకరాలు అసైను చేసిన భూమి ఉండగా 4992.20 ఎకరాలు పరాధీనంలో ఉంది. కళ్యాణదుర్గం డివిజన్ పరిధిలో 125062.74 ఎకరాలకు అసైను చేస్తే 2588.91 ఎకరాలు అన్యాక్రాంతమైంది. మొత్తం అసైను చేసిన దానిలో ఆరు శాతం భూమి ఇతరుల వద్దకు చేరింది. 5769 మంది రైతుల నుంచి 13648.83 ఎకరాలు ఇతరుల వద్దకు చేరింది. ఇందులో అనంతపురం రెవెన్యూ డివిజన్ పరిధిలోనే ఎక్కువగా పరాధీనమైంది. 133425 ఎకరాలు వారి వారుసుల వద్దనున్నట్టు అధికారిక రికార్డులు చెబుతున్నాయి. ఇక 75828 ఎకరాలు అసైనీల వద్దనే ఉన్నాయి.

ఖరీదైన భూములపై కన్ను

భూ యాజమాన్య హక్కులు ప్రభుత్వం కల్పిస్తున్న నేపథ్యంలో ఖరీదైన భూములపై రియల్ ఎస్టేట్ వ్యాపారులు, నేతల కళ్లు పడ్డాయి. ఇప్పటి వరకు అసైన్డు భూమి కావడంతో కొనుగోళ్లకు వెనుకడుగు వేస్తూ వచ్చిన వారు ఇప్పుడు ముందుగా గుర్తించి పేదల నుంచి భూ యాజమాన్యహక్కు పత్రాలు అందిన వెంటనే తమ వశం చేసుకునేందుకు వీలుగా పావులు కదుపుతున్నట్టు ఆరోపణ లున్నాయి. ఎన్ఒసి పొందడం కూడా గగనమయ్యే పరిస్థితుల్లో వారు తమకిచ్చేయాలని ముందుగా ఒప్పందాలు చేసుకునేందుకు సైతం సిద్ధపడుతున్నారు. ప్రభుత్వం జులైలో ప్రకటించినా ఇంకా పూర్తి వివరాల సేకరణలో అధికార యంత్రాంగ ముంది. అన్నీ పూర్తయితే వెల్లడి స్తామని చెబుతు న్నారు. ప్రభుత్వం సూచించిన ప్రకారమైతే జాబితాలు సిద్ధమవగానే సచివాలయాల వద్ద వీటిని ప్రదర్శనకు పెడుతామని ప్రకటించింది. వీటిని ఏర్పాటు చేస్తారా లేదా అన్నది చూడాల్సి ఉంది.

పోలీసుల త్యాగాలు మరువలేనివి

అమరవీరుల సంస్మరణదినంలో ఎస్పీ, కలెక్టర్

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

సమాజ భద్రత, ప్రజల రక్షణలో పోలీసులు అందిస్తున్న సేవలు మరువలేనివని పలువురు పేర్కొన్నారు. పోలీసు కార్యాలయం ఆవరణలోని పోలీసు అమరవీరుల స్థూపం వద్ద పోలీసు అమరవీరుల సంస్మరణ దినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్జి రాకేష్, కలెక్టర్ అరుణ్‌బాబు, ఎస్పీ మాధవరెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై పోలీసు అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో పోలీస్ వ్యవస్థ ఎంతో కీలకమైందన్నారు. దేశ రక్షణ, సమాజ భద్రత రక్షణల కోసం ప్రాణాలు అర్పించిన పోలీసు అమరవీరుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. విధి నిర్వహణలో ఎన్నో అటంకాలు ఎదురైనా వాటిని తట్టుకుని సవాళ్లను అధిగమిస్తూ సమాజాన్ని కాపాడుతున్న వ్యవస్థ అంటే పోలీస్ గుర్తొస్తుందన్నారు. జిల్లాలో శాంతి భద్రతలకు ఎక్కడా సమస్యలు తలెత్తకుండా అన్ని చర్యలూ తీసుకుంటున్నట్లు చెప్పారు. శ్రీ సత్యసాయి జిల్లా పోలీస్ శాఖలో పనిచేస్తున్న కానిస్టేబుల్ రణధీర్ చిన్న వయసులోనే విధి నిర్వహణలో శాశ్వతంగా కన్ను కోల్పోయారని చెప్పారు. ఇలాంటి వారి సేవలు ఎన్నటికీ మరువలేనివన్నారు. పోలీసు అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా జిల్లాలో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, అమర పోలీసులను పేరుపేరునా స్మరించుకోవడంతో పాటు వారి సేవలు గురించి ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు. రక్తదానం, మెడికల్ క్యాంపులు, ఓపెన్ హౌస్, పోలీసుల త్యాగాలు తెలియజేసే సాంస్కృతిక కార్యక్రమాలు, చిత్రాల ప్రదర్శనలు తదితర కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు. ప్రజలు ఈ కార్యక్రమాల్లో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. అనంతరం పోలీసు అమర వీరుల స్తూపం వద్ద అమరులైన బాబావలి, చంద్రశేఖర్ కుటుంబ సభ్యులకు కలెక్టర్, ఎస్పీ చేతుల మీదుగా చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎన్.విష్ణు, (ఎ.ఆర్), డీఎస్పీ విజయ్ కుమార్ డీఎస్పీలు శ్రీలత, శ్రీనివాసులు కంజక్షన్, పిరా, వరప్రసాద్, ఎస్‌బిఐ రవీంద్రారెడ్డి, ఆర్‌ఐలు, టైటాస్, రాజశేఖర్ రెడ్డి నారాయణ, ఆర్ఎస్ఐలు, డిపిఒ సిబ్బంది, అమర పోలీసు కుటుంబాలు పాల్గొన్నారు.

యుటిఎఫ్ దీక్ష భగ్నం

యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు జయచంద్రారెడ్డిని బలవంతంగా అరెస్టు చేస్తున్న పోలీసులు

ప్రజాశక్తి -పెనుకొండ

రాష్ట్ర ప్రభుత్వం జిపిఎస్‌ను రద్దు చేసి వెంటనే పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ యుటిఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక దీక్షను శనివారం పోలీసులు భగ్నం చేశారు. దీక్ష చేస్తున్న నరేష్, ఆదిజినేష్, సోమశేఖర్‌లను బలవంతంగా అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. అక్కడి నుంచి ప్రభుత్వాసుపత్రికి తరలించి వైద్య చికిత్సలు చేయించి, వ్యక్తిగత పూచీకత్తుపై విడుదల చేశారు. అంతకుముందు పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద చేపట్టిన నిరవధిక నిరాహార దీక్ష శిబిరం వద్ద నాయకులు జిపిఎస్ గెజిట్ ప్రతులను దహనం చేశారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు శెట్టిపి జయచంద్రరెడ్డి మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లో సిపిఎస్‌ను రద్దు చేస్తానని చెప్పిన సిఎం జగన్ జిపిఎస్‌ను తీసుకురావడం ఉద్యోగ, ఉపాధ్యాయులను మోసం చేయడమే అన్నారు. దీక్షలకు జెవివి జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఆదిశేషు, సాహితీ స్రవంతి జిల్లా అధ్యక్షులు హరి, ఘనగిరి జన చైతన్య వేదిక అధ్యక్షులు రాజశేఖర్‌రెడ్డి, ఎపి ఎన్‌జిఒ నాయకులు, మధు, వైఎస్ఆర్‌టిఎఫ్ నాయకులు వేణుగోపాల్‌రెడ్డి సంఘీభావం తెలిపారు. దీక్షలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి నారాయణస్వామి, జి.రమేష్, మండల నాయకులు టి.రమేష్, రామాంజనేయులు, గంగాధర్, శేషాద్రి, తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ ఛైర్‌పర్సన్ కాచర్ల లక్ష్మి, కౌన్సిలర్ సరితాల ఆశాబీ, కమిషనర్ బండి శేషన్న

పేదలందరికీ మెరుగైన వైద్యం

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

పేదలకు మెరుగైన వైద్యం అందించడమే జగనన్న ఆరోగ్య సురక్ష లక్ష్యమని మున్సిపల్ ఛైర్మన్ కాచర్ల లక్ష్మి, మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న తెలిపారు. పట్టణంలో మార్కెట్ వీధి, కేతిరెడ్డి కాలనీ, గాంధీ నగర్ ప్రభుత్వ పాఠశాలల్లో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ మూడు చోట్ల కమిషనర్, ఛైర్మన్ పర్యటించి అక్కడ రోగులకు అందుతున్న వైద్య చికిత్సలను అడిగి తెలుసుకున్నారు. కమిషనర్ మాట్లాడుతూ జగన్న ఆరోగ్య సురక్షను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ జిలాన్ బాషా, సరితాల ఆశాభి, వార్డు ఇన్‌ఛార్జిలు సరితాల బాషా, దాసునాయక్, సచివాలయాలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆల్ ఇండియా షెడ్యూల్ ట్రైబల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా కమిటీ ఎంపిక

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

శ్రీ సత్యసాయి జిల్లా ఆల్ ఇండియా షెడ్యూల్ ట్రైబల్ అసోషియేషన్ నూతన జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. అనంతపురం జిల్లా అధ్యక్షులు అశోక్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ కె.రామానాయక్ ఆధ్వర్యంలో శ్రీ సత్యసాయి జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులుగా గోపాల్ నాయక్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కె.మోహన్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా శేషాద్రి, కోశాధికారిగా రాజా రమేష్ నాయక్, గౌరవాధ్యక్షులుగా వెంకటరమణ నాయక్, మల్లికార్జున నాయక్, జిల్లా వైస్ ప్రెసిడెంట్‌గా కె.శ్రీనివాసులు, హనుమంతు, ఎం.రవీంద్ర నాయక్, జాయింట్ సెక్రటరీగా రఘునందన్ నాయక్, ఎం.చెన్ననాయక్, ఈసీ మెంబర్లుగా వై.సురేష్, ఈ హనుమంతు, ఎం.శ్రీరాములు నాయక్, శాంతి నాగరాజు, రాజేష్‌లను ఎన్నుకున్నారు.

ఇళ్ల పట్టాలపై కలెక్టర్ సానుకూల స్పందన

ప్రజాశక్తి-చిలమత్తూరు

చిలమత్తూరులో పేదల ఇళ్ల స్థలాలపై కలెక్టర్ అరుణ్‌బాబు సానుకూలంగా స్పందించారని వ్యకాసం నాయకులు తెలిపారు. ఇళ్ల పట్టాల సమస్యలపై నాయకులు శనివారం ఉదయం కలెక్టర్‌ను కలిశారు. దీనిపై ఆయన సానుకూలంగా స్పందించి పేదలకు న్యాయం చేస్తామని వ్యకాసం నాయకులకు మాట ఇచ్చారు. ఈ సందర్భంగా వ్యకాసం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న, అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ కోర్టులో ఉన్న ముద్దప్పల్లి లేఅవుట్ సంబంధించిన కేసు తీర్పు ప్రభుత్వానికి అనుకూలంగా వచ్చే అవకాశం ఉందని స్పష్టం చేశారని అన్నారు. అలా కాకపోతే గుడిసెలు వేసుకున్న 805 జగనన్న లే అవుట్ స్థలాన్ని క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి రిజర్వ్ చేశారా లేదా? ఎందుకు రిజర్వ్ చేశారు అన్న వాటిని తహశీల్దార్‌తో వివరాలు సేకరించి సాధ్యాసాధ్యాలు పరిశీలిస్తామని తెలిపారన్నారు. వారంలోపల అందరికీ ఇళ్ల పట్టాలు ఇచ్చేందుకు కషి చేస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారన్నారు. ఇళ్ల పట్టాలు ఇచ్చేంత వరకు పోరాటాన్ని యథావిధిగా కొనసాగిద్దామని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు లక్ష్మినారాయణ, రామచంద్ర, రహంతుల్లా, సదాశివరెడ్డి, శివ, చందు, రియాజ్, నాగరాజు, మణి పాల్గొన్నారు.

ప్రభుత్వాసుపత్రిలో అన్నదానం

ప్రజాశక్తి -పెనుకొండ

అన్నదానం చేస్తున్న నాగార్జున

పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో శనివారం నాడు దేవరకొండ నాగార్జున భార్యా ప్రసునాంబ జ్ఞాపకార్థం రోగులకు అన్నదానం నిర్వహించారు. 2వ వర్ధంతి సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. 120 మందికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా కమిటీ కన్వీనర్ శంకరప్ప, అడ్వకేట్ శ్రీరాములు పాల్గొన్నారు.

కుల జనగణన చేపట్టాలి

◆ ఆరు సూత్రాలే ప్రధాన అజెండా ◆ సిడబ్ల్యూసి సభ్యుడు రఘువీరారెడ్డి

ప్రజాశక్తి-కదిరి టౌన్

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తక్షణం దేశవ్యాప్తంగా కుల జనగణన చేపట్టాలని సిడబ్ల్యూసి మెంబర్ రఘువీరారెడ్డి, ఏపీ పిసిసి రాష్ట్ర అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు డిమాండ్ చేశారు. కదిరి పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం నాడు బహిరంగ సభను నిర్వహించారు. ఆర్అండ్‌బి బంగ్లా నుంచి అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు .ఈ సందర్భంగా రఘువీరారెడ్డి మాట్లాడుతూ బీసీలకు ఉపకోటా కల్పించి కుల జనగణన చేపట్టి మహిళా రిజర్వేషన్ బిల్లు తక్షణమే అమలు చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ బీసీలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. 2011లోనే కులగణ ప్రాతిపదికన జనాభా లెక్కలు చెపట్టామని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం బీసీలకు ఎన్నికల ముందు మభ్యపెడుతూ మోసం చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో ఉన్న మూడు పార్టీలు బిజెపికి తొత్తులుగా మారి, రాష్ట్ర ప్రజలకు తీవ్ర అన్యాయం చేస్తున్నాయని విమర్శించారు. కాంగ్రెస్ ఆరు సూత్రాల ప్రధాన ఎజెండాగా రాబోవు ఎన్నికల్లో ఆరు సూత్రాలే ప్రధాన ఎజెండాగా కాంగ్రెస్ పార్టీ ముందుకు వెళుతుందన్నారు. భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ తిరుగులేని శక్తిగా ఎదుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేసే పథకాల ముందు మిగిలిన పార్టీల మేనిఫెస్టోలు సరితూగవన్నారు. కేంద్రంలో ఇండియా కూటమి జెండా ఎగరడం తథ్యం అని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు తులసిరెడ్డి, కొప్పుల రాజు, కార్యదర్శి సిడి మయ్యప్పన్, కార్యనిర్వహక అధ్యక్షులు జంగా గౌతమ్ జిల్లా అధ్యక్షుడు సుదాకర్, పిసిసి ఉపాధ్యక్షుడు కెటి.శ్రీధర్, కోటా సత్యం , ప్రధాన కార్యదర్శులు హరి ప్రసాద్, పులివెందుల నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు తిరుపాల్ రెడ్డి పాల్గొన్నారు.

కదిరిలో ర్యాలీ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

సాగు, ఇళ్ల పట్టాలు ఇవ్వండి : సిపిఎం

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

పేదల స్వాధీన అనుభవంలో ఉన్న ప్రభుత్వ వ్యవసాయ సాగుభూములు, ఇంటి స్థలాలకు పట్టాలు ఇవ్వాలని సిపిఎం నాయకులు కోరారు. సాగు భూములు, ఇళ్ల స్థలాలకు సంబంధించి పట్టాలు ఇవ్వాలని గత సోమవారం నాడు లేపాక్షి, చిలమత్తూరు మండలాల పరిధిలోని పేదలు పెద్ద ఎత్తున కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఆరోజున కలెక్టర్ అందుబాటులో లేకపోవడంతో శనివారం నాడు ఆయనతో చర్చలు నిర్వహించేలా అధికారులు హామీ ఇచ్చారు. ఈ మేరకు కలెక్టరేట్లో సిపిఎం నాయకులు కలెక్టర్ అరుణ్ బాబును కలిశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఈఎస్.వెంకటేష్ మాట్లాడుతూ పెనుకొండ రెవెన్యూ డివిజన్ పరిధిలోని వివిధ మండలాల్లో భూములు, సొంత ఇళ్లు లేని దళిత, గిరిజనులు, వెనుకబడిన తరగతులు నిరుపేద కుటుంబాలు దశాబ్దాల తరబడి సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు ఇవ్వాలన్నారు. పట్టాలు లేనందున పేదలు సాగులో ఉన్నప్పటికీ ప్రభుత్వ సంక్షేమ వ్యవసాయ పథకాలు, సబ్సిడీ విత్తనాలు తదితరం వారికి వర్తించలేదన్నారు. సొంతిళ్లు లేక పేదలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. పెరిగిన నిత్యావసర ధరలతో పాటు ఇంటి అద్దెలు కట్టుకుని కుటుంబాలను పోషించుకోలేక పోతున్నారన్నారు. రొద్దం, కోగిర రెవెన్యూ పొలం సర్వే నెంబర్లు 666, 669లో ప్రభుత్వ భూమి సుమారు 500 ఎకరాల్లో కోగిర, శాపురం, కంబాలపల్లి, భాగసంపల్లి తదితర గ్రామాల పేదలు సాగు చేసుకుంటున్నారన్నారు. పెనుకొండ రెవెన్యూ పొలంలో గొందిపల్లి పొలం సర్వేనెంబర్168 నందు 150 ఎకరాలు సాగు చేసుకుంటున్నారన్నారు. పెనుకొండ పట్టణంలో దాదాపు 300 మంది పేదలు ప్రభుత్వ భూములలో గుడిసెలు వేసుకుని ఉన్నారన్నారు. సోమందేపల్లి గ్రామానికి చెందిన 80 మంది పేద కుటుంబాలు 200 ఎకరాల్లో సాగులో ఉన్నారన్నారు. లేపాక్షి మండలంలో కొర్లకుంట, కొండూరు గ్రామాల దళిత కుటుంబాలు సాగు చేసుకుంటున్న భూమిని కుశలవ ప్రాజెక్టు కోసం దళితులు సాగుచేస్తున్న భూములను లాక్కున్నారన్నారు. వారికి ప్రత్యామ్నాయంగా వేరే చోట భూములు చూపించాలని డిమాండ్ చేశారు. చిలమత్తూరు మండలం దేమకేతిపల్లి రెవెన్యూ పొలంలో దళిత మైనార్టీ కుటుంబాలు సాగు చేసుకుంటున్నారన్నారు. చిలమత్తూరు గ్రామానికి చెందిన 400 మంది పేదలు ప్రభుత్వ స్థలంలో గుడిసెలు వేసుకుని ఉన్నారన్నారు. వీటన్నింటినీ పరిశీలించి పేదలు సాగులో ఉన్న భూములకు, ఇళ్ల స్థలాలకు పట్టాలు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై కలెక్టర్ అరుణ్‌బాబు స్పందించి వీటన్నింటినీ పరిశీలన చేసి పేదలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఫిరంగి ప్రవీణ్ కుమార్, ఇళ్ల స్థలాల పోరాట కమిటీ సభ్యులు శివారెడ్డి, రహమతుల్లా, నరసింహ, సరస్వతి, రియాజ్, వేణు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు వినతిపత్రం అందిస్తున్న సిపిఎం నాయకులు

కేతిరెడ్డిపై ఆరోపణలు చేస్తే సహించం

రేగాటిపల్లి సర్పంచి సురేష్ రెడ్డి

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

ధర్మవరం నియోజకవర్గం అభివద్ధి కోసం పరితపించే ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డిపై జనసేన నాయకుడు మధుసూదన్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని రేగాటిపల్లి సర్పంచి సురేష్ రెడ్డి హెచ్చరించారు. శనివారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శుక్రవారం రాత్రి ఇద్దరు వ్యక్తుల మధ్య గొడవ జరిగితే దానిని ఎమ్మెల్యే కేతిరెడ్డికి ఆపాదించడం సిగ్గుచేటన్నారు. దాడికి కారణమైన వారిని వెంటనే పోలీసులు అరెస్ట్ చేసి కేసు నమోదు చేసిన విషయాన్ని ఆయన గుర్తించాలన్నారు. పరిటాల రవీంద్ర హయాంలో చిలకం మధుసూదన్‌రెడ్డి దందాలు చేసి ఆక్రమంగా డబ్బులు సంపాదించడం వాస్తవం కాదాని ప్రశ్నించారు. రేగాటిపల్లిలో సర్పంచిగా గెలువలేని వ్యక్తి మధుసూదన్‌రెడ్డి అన్నారు. భవిష్యత్తులో కేతిరెడ్డిపై నిందారోపణలు కొనసాగిస్తే నాలుక కోస్తానని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎంపీటీసీ రవీందర్ రెడ్డి. వైఎస్సార్సీపీ నాయకులు బోగే కొండారెడ్డి, సర్పంచి సోమశేఖర్‌రెడ్డి, విశ్వనాథరెడ్డి, అప్పిరెడ్డి, ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముదిగుబ్బ : జనసేన నాయకుడు మధుసూదన్ రెడ్డి తన స్థాయిని మరచి ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డిని విమర్శిస్తే తగిన బుద్ధి చెబుతామని వైసిపి మాజీ కన్వీనర్ ఇందుకూరు నారాయణరెడ్డి తెలిపారు. శనివారం సాయంత్రం జాతీయ రహదారిపై మధుసూదన్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేసి తమ నిరసన తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ధర్మవరం అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్నారని చెప్పారు. అలాంటి వ్యక్తిపై లేనిపోని ఆరోపణలు చేస్తే సహించేది లేదన్నారు. పంచాయతీ సర్పంచిగా కూడా గెలవలేని వ్యక్తి కేతిరెడ్డిని విమర్శించడం విచిత్రంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ముదిగుబ్బ సర్పంచి లక్ష్మిదేవి, చంద్రాయుడు, భాస్కర్, కుళ్లాయప్ప తదితరులు పాల్గొన్నారు.

విద్యతో అన్ని విధాలా గుర్తింపు

ప్రతిభా విద్యార్థుల సన్మాన సభలో వేణురెడ్డి

ప్రజాశక్తి-హిందూపురం

విద్యార్థులకు విద్యతోనే అన్ని విధాలా గుర్తింపు లభిస్తుందని వైసిపి నాయకులు వేణు రెడ్డి తెలిపారు. శనివారం పట్టణంలోని ఆర్ఎంఎస్ ఫంక్షన్ హాల్‌లో జామియా మసీద్ కమిటీ, జామియా సెంటర్ ఆధ్వర్యంలో దేశ, రాష్ట్రాల్లో వివిధ రంగాల్లో ఉన్నత ర్యాంకులు సాధించిన మైనారిటీ విద్యార్థులకు జ్ఞాపికలను అందించి సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న వైసిపి నాయకులు వేణు రెడ్డి మాట్లాడుతూ ముస్లిం మైనార్టీలలో ఆధునిక చదువులు చదివించడం చాలా తక్కువ అన్నారు. హిందూపురం నియోజకవర్గంలో మైనార్టీల్లో వారి పిల్లలకు ఆధునిక చదువులపై అసక్తిని పెంచి ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ఫార్మసీ డిప్లొమోలో జాతీయస్థాయిలో మొదటి ర్యాంకు సాధించిన పట్టణ నివాసి రహమత్ కుమార్తె ముస్కాన్‌ను, వివిధ విభాగాల్లో టాప్ ర్యాంకులు సాధించిన మైనారిటీ విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. అనంతరం మంచి ర్యాంకులు సాధించిన విద్యార్థులందరికీ సన్మానం చేసి మెమొంటోలు అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ జబీవుల్లా, జామియా మసీదు ముత్తవల్లి నూరుల్లా ఖాన్, అబూబకర్ సిద్దిక్ సెట్, మైమన్ మసీద్ ముతవల్లీ ఆర్ఎంఎస్ షఫీవుల్లా, తహశీల్దార్ హసీనా సుల్తానా, రిటైర్డ్ టీచర్ అక్బర్ షరీఫ్, వైసిపి టౌన్ ఏ బ్లాక్ కన్వీనర్ సీఎం సాధిక్, మార్కెట్ చాంద్, జామియా సెంటర్ నిర్వాహకులు నూర్ షరీఫ్, షఫీవుల్లా, పజిలే కరీం, మహబూబ్ బాషా, గౌస్ పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో మెరుగైన వైద్య సేవలు

జగనన్న సురక్ష ద్వారా ప్రజలకు అన్ని రకాల వైద్య పరీక్షలు చేస్తున్నారని, ఈ కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని వైసిపి నాయకులు వేణురెడ్డి తెలిపారు. శనివారం నాడు హిందూపురం రూరల్ మండలం చలివెందలలో సర్పంచి ఉపేంద్ర రెడ్డి అధ్యక్షతన ప్రాథమిక పాఠశాల ఆవరణంలో జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి వైసిపి నియోజకవర్గం ఇన్‌ఛార్జి దీపిక భర్త వేణు రెడ్డి, మాజీ సమన్వయకర్త వేణుగోపాల్ రెడ్డి, వైసిపి నాయకురాలు మధుమతి రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులోనే వైద్యం అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. అనంతరం వైఎస్సార్ కంటి వెలుగు పథకం కింద అర్హులైన లబ్ధిదారులకు కళ్ళ అద్దాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నరేంద్ర కుమార్, జెడ్పీటీసీ నాగభూషణప్ప, ఎంపీపీ రత్నమ్మ, వైస్ ఎంపీపీలు రఘునాథ్ రెడ్డి, రామంజప్ప, మండల కన్వీనర్ సంతెబిదునురు రాము, సర్పంచులు రమేష్, దేవరాజు, శ్రీనివాస్ రెడ్డి, నంజప్ప, ఎంపీటీసీలు తులసి, ఏకాశప్ప, జేసీఎస్ కన్వీనర్ గిరి, నాయకులు రాచపల్లి వేణుగోపాల్ రెడ్డి, మహేంద్ర నాథ్ రెడ్డి, రవీంద్ర రెడ్డి, బసిరెడ్డి, సుధాకర రెడ్డి, నాగభూషణ రెడ్డి, నరేష్, రమణ, బాబుల్లి, అమర్నాథ్ రెడ్డి పాల్గొన్నారు.

ముస్కాన్‌కు మెమెంటో అందించి అభినందిస్తున్న వేణు రెడ్డి

ఎస్ఐ వెంకటనారాయణతో మాట్లాడుతున్న సిఐ వెంకటేశ్వర్లు

ఫ్యాక్షన్ గ్రామాలపై ప్రత్యేక దృష్టి : సిఐ

గాండ్లపెంట : మండల పరిధిలోని ఫ్యాక్షన్ గ్రామా లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కదిరి రూరల్ సిఐ వెంకటేశ్వర్లు ఎస్ఐ వెంకటనారాయణ, సిబ్బందిని ఆదేశించారు. సిఐ శనివారం స్థానిక పోలీస్ స్టేషన్‌ను సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ మండలంలో పేకాట, మద్యం అక్రమ రవాణా, మట్కా, తదితర అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. కార్యక్రమంలో జమేదారు రామయ్య, శ్రీనివాసులు, నాగరాజు, మురళీ, బాషా, తదితరులు పాల్గొన్నారు.

చదువుతోనే ఉన్నత భవిష్యత్తు

కదిరి టౌన్ : చదువుతోనే ఉన్నత భవిష్యత్తుకు చేరుకోవచ్చని లైబ్రేరియన్ క్రిష్ణకిషోర్‌రెడ్డి తెలిపారు. దసరా సెలవుల నేపథ్యంలో శనివారం కదిరి గ్రంథాలయాల్లో లైబ్రేరియన్ అధ్యక్షతన 'చదువంటే మాకిష్టం' కార్యక్రమం నిర్వహిం చారు. ఈ నెల 15 నుంచి 21వ తేదీ వరకూ కదిరి శాఖా గ్రంథాల యంలో నిర్వహించిన 'చదువంటే మా కిష్టం' కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు కథలు చదవడం, చిత్రలేఖనం, తదితర కార్యక్రమాలు నిర్వహించి బహుమ తులు అందజేశారు. కార్యక్రమంలో లైబ్రేరియన్ క్రిష్ణకిషోర్‌రెడ్డి, సిబ్బంది చాంద్‌బాషా, పాఠకులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

జనసేన నాయకుడిపై దాడి హేయం

కదిరి టౌన్ : జనసేన పార్టీ నాయకుడు రాజారెడ్డిపై ఎమ్మెల్యే కేతిరెడ్డి ప్రయివేటు సైన్యం దాడి చేయడం హేయమైన చర్య అని జనసేన నాయకులు తమ్మిశెట్టి వెంకట రమణ పేర్కొన్నారు. పట్టణంలో శనివారం వారు మాట్లాడుతూ ప్రజల హక్కులు, అవినీతిపై ప్రశ్నించే వారిపై వైసిపి పాలనలో దాడులు జరుగుతూనే ఉన్నాయన్నారు. ప్రజలే కాక ప్రభుత్వ ఉద్యోగులు సైతం దాడులకు బలవుతున్నారన్నారు. దాడులను పోలీసులు నిలువరించకుండా ప్రేక్షకపాత్ర పోషిసుండడం దురదృష్టకరమన్నారు. భవిష్యత్తులో వైసిపి నాయకులకు గుణపాఠం తప్పదన్నారు.

స్నేహితుని కుటుంబానికి ఆర్థికసాయం

అమరాపురం : రొళ్ల మండల పరిధిలోని అలుపనపల్లి గ్రామానికి చెందిన శివన్న సిఆర్‌పిగా పని చేస్తూ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న హిందూపురంలోని ఎస్‌డిజిఎస్ కాలేజీలో 2002-05లో చదివిన తోటి విద్యార్థులు అమరాపురం మండలంలోని కె.శివరం గ్రామానికి చెందిన అంబరీష్, కాంతరాజు ఆధ్వర్యంలో స్నేహితుల నుంచి వసూలు చేసిన రూ. 30 వేలను శనివారం శివన్న కుటుంబానికి అందజేశారు. శివన్నకు భార్య మంజుల, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు.

కోడిపల్లిలో పంటకోత ప్రయోగం

లేపాక్షి : మండల పరిధిలో ఖరీఫ్-2023లో సాగుచేసిన మొక్కజొన్నకు సంబంధించి శనివారం పంటకోత ప్రయో గాలు నిర్వహించారు. పర్యవేక్షణ అధికారి ఎడిఎ అల్తాఫ్ అలీఖాన్ సమక్షంలో కోడిపల్లి గ్రామంలో నీటి పారుదల కింద ఆది నారాయణరెడ్డి పొలంలో 0.73సెంట్ల విస్తీర్ణంలో 5/5 మీటర్లలో 5.170 కిలోల దిగుబడి వచ్చింది. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ఎఇఒ పుష్పలత, శ్రీనివాసులు, రఘు, పాల్గొన్నారు.

ఎమ్మెల్యే విరాళం

కదిరి టౌన్ : దసరా పండుగ పురస్కరించుకొని రూరల్ మండల పరిధిలోని కాలసముద్రంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి ఎడ్ల బండ్ల పరుగు పందెం పోటీలకు హాజరయ్యే రైతులకు భోజన సౌకర్యాలకు గానూ శనివారం ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్ధారెడ్డి రూ. 50 వేల విరాళాన్ని నిర్వాహకులు మాజీ సర్పంచి ఇంద్రప్రసాద్‌రెడ్డికి అందజేశారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు .

ఆర్థికసాయం

బుక్కపట్నం : మండల పరిధిలోని రామసాగరం గ్రామానికి చెందిన వైసిపి కార్యకర్త పెద్దన్న ఇల్లు గురువారం రాత్రి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల పాక్షికంగా దెబ్బతింది. ఈ విషయం తెలియడంతో వైసిపి రాష్ట్ర సిఇసి సభ్యులు సోమశేఖర్ రెడ్డి శనివారం ఆ గ్రామం వెళ్లి పెద్దన్నను పరామర్శించి రూ. 10వేలు అందజేశారు. ఆయన మాట్లా డుతూ కార్యకర్తలకు ఎప్పుడూ అండగా ఉంటామన్నారు. రాబోయే ఎన్నికల్లో వైసిపి జెండా ఎగురవేసేలా కార్యకర్తలను సంసిద్ధం చేస్తామని తెలిపారు. ఆయన వెంట నాయకులు కొత్తకోట చక్రధర్‌రెడ్డి, శంకర్, చెంద్రాయుడు, శ్రావణ్, డీలర్ కేశప్ప, శ్రీరాములు, భార్గవ్, సురేంద్ర ఉన్నారు.

ఆలయ నిర్మాణానికి స్థలం వితరణ

హిందూపురం : పట్టణ పరిధిలోని ఫణినగర్‌లో నూతనంగా నిర్మిస్తున్న శివాలయానికి 4 సెంట్ల స్థలాన్ని దానం చేసినట్లు వైసిపి నాయకులు సుభాష్‌గాంధీ తెలిపారు. ఈ మేరకు శనివారం ఆయన తన స్వాధీనంలో ఉన్న స్థలాన్ని తమిళ్ శక్తి సేన సభ్యులకు చూపించారు. కార్యక్రమంలో తమిళ్ శక్తి సేన నాగసుబ్రహ్మణ్యం, కిషోర్, చిట్టి, కుమార్, నవీన్, మణి పాల్గొన్నారు.

టిడిపి మండల కన్వీనర్ కుమారుడి మృతికి నివాళి

గోరంట్ల రూరల్ : టిడిపి మండల కన్వీనర్ సోమశేఖర్ కుమారుడు ఈశ్వర్ అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న టిడిపి మండల నాయకులు పులేరు గ్రామం చేరుకొని మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. పరామర్శించిన వారిలో బికె పార్థసారథి అల్లుడు శశిభూషణ్ పటేల్, కొత్తపల్లి దేవా నరసింహప్ప, మండల ప్రధాన కార్యదర్శి అశ్వర్థరెడ్డి, అజ్మతుల్లా, చంద్ర, టిడిపి జిల్లా కార్యదర్శి బీరే వేణుగోపాల్ రాయల్, ఉత్తమరెడ్డి, రవిమోహన్, సుధాకర్‌రెడ్డి, జయరామ్, శ్రీనివాసులు, ఫిరోజ్ అహ్మద్ ఉన్నారు.

ఘనంగా పోలీసు అమరువీరుల దినోత్సవం

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

పోలీసు అమరవీరుల ఆశయాల స్ఫూర్తితో పునరంకితమవుదామని వన్ టౌన్ సిఐ సుబ్ర మణ్యం సూచించారు. పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా శనివారం స్థానిక పోలీస్ స్టేషన్ ఎదుట ఉన్న స్థూపానికి సిఐతో పాటు ఎస్ఐ గౌస్‌పీరా, సిబ్బంది పూలమాలలు వేసి రెండు నిమిషాలు మౌనం పాటించారు. సిఐ మాట్లాడుతూ తీవ్రవాదులు, ఉగ్రవాదులు, మతచాందసవాదులు, అసాంఘిక శక్తుల నుంచి సమాజానికి రక్షణ కల్పించేందుకు పోలీసులు ప్రాణాలు పణంగా పెడుతున్నారన్నారు. ప్రతి పోలీసు దేశానికి వెన్నెముక లాంటివాడన్నారు. స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నతపాఠశాల ఆవరణలో రక్తం బంధం ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో సిఐతో పాటు సిబ్బంది, ధర్మవరం ప్రెస్‌క్లబ్ కమిటీ సభ్యులు, పలువురు రక్తదానం చేశారు. రక్తదాతలకు సిఐ సర్టిఫికెట్లు ప్రదానం చేశారు.

స్థూపం వద్ద నివాళులర్పిస్తున్న సిఐ సుబ్రమణ్యం, సిబ్బంది

నల్లచెరువు : స్థానిక బస్టాండ్ కూడలితో పాటు పోలీస్ స్టేషన్ వద్ద శనివారం నల్లచెరువు ఎస్ఐ లింగన్న ఆధ్వర్యంలో బ్యానర్లు ఏర్పాటు చేసి పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఎస్ఐ మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీసులను స్మరించుకుంటూ ఏటా అక్టోబర్ 21వ తేదీ పోలీసు అమరవీరుల దినోత్సం నిర్వహించుకుంటున్నామన్నారు. విధి నిర్వహణలో అమరులైన పోలీసులకు నివాళులర్పించారు. కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

రొళ్లలో పోలీసు అమరవీరుల దినోత్సవం నిర్వహిస్తున్న దశ్యం

మడకశిర : నియోజకవర్గ వ్యాప్తంగా ఆయా స్టేషన్లలో పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. పట్టణంలోని పోలీసు అమరవీరుల పార్కులో సిఐ సురేష్ బాబు, ఎస్ఐ లోకేష్ ఆధ్వర్యంలో అమరవీరుల దినో త్సవం ఘనంగా నిర్వహించారు. రొళ్ల స్టేషన్లో ఎస్ఐ మధు రామచంద్రుడు ఆధ్వర్యంలో పోలీసు అమరవీరుల దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో పోలీసులు, ప్రజలు పాల్గొన్నారు.

కదిరి ఆర్‌డిఒగా బాధ్యతలు చేపట్టిన వంశీకృష్ణ

ప్రజాశక్తి-కదిరి టౌన్

కదిరి నూతన ఆర్‌డిఒగా శనివారం వంశీకృష్ణ బాధ్యతలు చేపట్టారు. అనంతరం పుట్టపర్తికి వెళ్లి కలెక్టర్ పి.అరుణ్‌బాబు, డిఆర్ఒ కొండయ్యను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు. నూతన ఆర్‌డిఒకు పలువురు అధికారులు బొకేలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ కదిరి రెవెన్యూ డివిజన్‌లోని సమస్యల పట్ల అవగాహన చేసుకుని బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని తెలిపారు. అలాగే కదిరి ఆర్‌డిఒగా విధులు నిర్వహిస్తున్న రాఘవేంద్ర బదిలీపై వెళ్లడంతో పట్టణంలోని ఆర్‌డిఒ కార్యాలయ కాన్ఫరెన్స్ హాలులో ఆత్మీయ వీడ్కోలు సభ నిర్వహించారు. రాఘవేంద్రకు కదిరి డివిజన్‌లోని తహశీల్దార్లు, డిప్యూటీ తహశీల్దార్లు, విఆర్‌ఒలు ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. పలువురు ఆయన సేవలను కొనియాడారు.

కలెక్టర్ అరుణ్‌బాబును కలిసిన కదిరి ఆర్‌డిఒ వంశీకృష్ణ

సోషల్ మీడియాలో వ్యక్తిగత విమర్శలు చేస్తే కేసులే : డీఎస్పీ

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

ఏ రాజకీయ పార్టీకి చెందిన వారైనా సోషల్ మీడియాలో వ్యక్తిగతంగా విమర్శించుకుంటే కేసులు నమోదు చేస్తామని డీఎస్పీ శ్రీనివాసులు, వన్ టౌన్ సిఐ సుబ్రహ్మణ్యం హెచ్చరించారు. స్థానిక వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో శనివారం డీఎస్పీ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జనసేన నాయకుడు రాజారెడ్డిపై జరిగిన దాడికి సంబంధించి పోలీసులపై ఆరోపణలు చేయడం సరికాదన్నారు. గొడవ జరుగుతోందని తెలియగానే 2 నిమిషా ల్లో ఎస్ఐ ప్రదీప్ కుమార్ సంఘలనా స్థలానికి చేరుకుని వారే ఆసుపత్రికి చేర్చారని తెలిపారు. ధర్మవరం ప్రశాం తంగా ఉందని ఎలాంటి గొడవలు లేవని తెలిపారు. ఓ టీ స్టాల్‌ల జనసేన నాయకుడు రాజారెడ్డి, వెంకటేష్ కూర్చుని ఉండగా అక్కడే ఉన్న వినయ్ కల్లు వ్యాపారంపై మా నాన్నను విమర్శిస్తావా అంటూ వెంకటేష్‌ను మందలించాడన్నారు. వినయ్, వెంకటేష్ గొడవపడగా రాజారెడ్డి వారిని అడ్డుకుని సర్ది చెప్పాడు. దీంతో వ్యక్తిగతంగా రాజారెడ్డిపై వినయ్ స్నేహితులు దాడికి పాల్పడ్డారన్నారు. ఇందులో ఎలాంటి రాజకీయం లేదన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ శ్రీనివాసులు

ప్రతిపక్షాలపై దాడులు తగదు:చిలకం

ప్రజాశక్తి ధర్మారం టౌన్

ఎమ్మెల్యే కేతిరెడ్డి ప్రయివేటు సైన్యంతో ప్రతిపక్షాలపై దాడులు చేయించడం తగదని జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని తన నివాసంలో శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేతిరెడ్డి అమాయకులపై దాడులు చేయించడం కాదు దమ్ముంటే నాతో పెట్టుకో అని సవాల్ విసిరారు. జనసేన నాయకుడు రాజారెడ్డిపై వైసిపి గుండాల దాడిని తీవ్రంగా ఖండించారు. నీ ప్రయివేటు సైన్యంతో గతంలో తిప్పేపల్లి లక్ష్మీనారాయణరెడ్డి, నెలకోట నాగిరెడ్డి, ఇందుకూరు శ్రీనివాసరెడ్డిలను చంపించింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. నీ దౌర్జన్యాలను భరించలేక నారాయణస్వామి, బండ్లపల్లి రాము వంటి వారు ఆత్మహత్య పాల్పడిన సంగతిని గుర్తు చేశారు. వేల కుటుంబాలకు సొంత భూమిని పంపిణీ చేసిన కుటుంబం మాది ఏదైనా ఉంటే ప్రజాస్వామ్య పద్ధతిలో ఎదుర్కొంటాం నీలాగా దొంగ దెబ్బతీయమన్నారు. ధర్మవరంలో జరుగుతున్న దాష్టీకంపై ఎస్పీని కలిసి విన్నవిస్తామన్నారు. దాడికి నిరసనగా ధర్మవరంలో ఆదివారం శాంతి ర్యాలీ నిర్వహిస్తామని, ప్రతిపక్ష పార్టీల నాయకులు, ప్రజాసంఘాలు సంఘీబావం తెలపాలని కోరారు. సమావేశంలో నాయకులు బెస్త శ్రీనివాసులు, అడ్డగిరి శ్యాంకుమార్, రామాంజి, బాలకృష్ణ పాల్గొన్నారు.

విలేకరులతో మాట్లాడుతున్న చిలకం మధుసూదన్‌రెడ్డి

ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆర్థిక బకాయిలు చెల్లించాలి : ఎస్‌టియు

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

ఉద్యోగ, ఉపాధ్యాయుల దీర్ఘకాలిక ఆర్థిక బకాయిలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని ఉద్యోగ సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ మేరకు శనివారం స్థానిక ఆర్‌డిఒ కార్యాలయం వద్ద ఆక్రందన దీక్షలు చేపట్టారు. ఎస్‌టి యు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రామ్మోహన్, శ్రీనివాసులు మాట్లాడుతూ ఆర్థిక బకాయిల కోసం ఉపాధ్యాయులు ఇంకెన్ని రోజులు ఎదురుచూడాలని ప్రశ్నించారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు హరిప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ వెంటనే సిపిఎస్, జిపిఎస్ రద్దు చేసి ఓపిఎస్‌ను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కౌన్సిలర్ కోణంకి చంద్రశేఖర్ మాట్లాడుతూ విలీనంతో పేరుతో పాఠశాల విద్యావ్యవస్థను నిర్వీర్యం చేయడాన్ని ఆపాలన్నారు. జిల్లా కార్యదర్శి ఆదినారాయణ మాట్లాడుతూ బోధనేతర యాప్‌లు రద్దు చేయాలన్నారు. ఆయా సమస్యలను పరిష్కరించకపోతే ఉద్యమాలను ఉధృతం చేస్తమని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్‌టియు నాయకులు వెంకటేశ్వర్లు, ఆంజనే యులు, లక్ష్మీప్రసాద్, వెంగమనాయుడు, కరియన్న, నారాయణప్ప, కృష్ణప్ప, నాగేంద్ర, గోబ్రేనాయక్, సుధాకర్, వెంకటనాయుడు, రమేష్, ఫయాజ్, శ్రీనివాసులు, విజయకుమార్, రాధా, రమణ, లక్ష్మీనరసప్ప, శివయ్య, వర్మ, వెంకటనారాయణ, విశ్వనాథ్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ఆక్రందన దీక్షలో పాల్గొన్న ఎస్‌టియు నాయకులు

మడకశిర : పుట్టపర్తిలో చేపట్టిన ఎస్‌టియు ఆక్రందన దీక్షలో టి.ఆదినారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో 2 లక్షల మంది ఉపాధ్యాయులు ఎదురుచూస్తున్న వివిధ ఆర్థిక బకాయిలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. రెండేళ్లుగా ఆర్జిత సెలవు, జీవిత బీమా, 11వ పిఆర్‌సి బకాయిలు, కరువు భత్యం, తదితరాలకు సంబంధించి రూ. 800 కోట్లు పెండింగ్లో ఉన్నాయన్నారు. వాటి కోసం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఉద్యమబాట పట్టామన్నారు.

అయోడిన్ ఉప్పుపై అవగాహన

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

ప్రతి ఒక్కరూ అయోడిన్ ఉప్పునే వాడాలని డిప్యూటీ డిఎంహెచ్ఒ సెల్వియా సాల్మన్ సూచించారు. పట్టణంలోని ప్రభుత్వాసుపత్రిలో శనివారం డిప్యూటీ డిఎంహెచ్ఒ ఆధ్వర్యంలో జాతీయ అయోడిన్ లోప రుగ్మ తల నివారణ వారోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించా రు. సెల్వియా సాల్మాన్ మాట్లాడుతూ అయోడిన్ ఉప్పును వాడాకపోతే గర్భిణులకు గర్భస్రావం, మృతశిశువు జన్మించడం, చదువులో చురుగ్గా లేకపోవడం, మందబుద్ధి కలిగి ఉండడం, జరుగుతుందని అలాగే ఉపయోగాలను వివరించారు. కార్యక్రమంలో ఆసుపత్రి సూపరిం టెండెంట్ పద్మలత, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ చెన్నారెడ్డి, దర్శనమల ఆసుపత్రి వైద్యురాలు పుష్పలత, కళావతి, మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ జయరాం నాయక్, పర్యవేక్షకుడు కిష్టప్ప, పర్యవేక్షకురాలు చైతన్ పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలతో ఎండుతున్న పంటలు

ప్రజాశక్తి-రొద్దం

మండలంలో బోర్ల కింద సాగు చేసిన పంటలు విద్యుత్ సమస్యలతో ఎండుతున్నాయి. ఓ వైపు నెల రోజుల నుంచి చినుకు జాడ లేకపోవడం మరోవైపు విద్యుత్ సమస్యలతో పంటలకు సకాలంలో నీరందించలేక పోతున్నామని రైతులు వాపోతున్నారు. వ్యవసాయానికి కొంతకాలం నిరంతరాయంగా 9 గంటలు విద్యుత్ సరఫరా ఉండేదని, ఎండలు ఎక్కువ కావడంతో అధికారులు విద్యుత్ సరఫరా వేళలను రాత్రి 12 నుంచి తెల్లవారుజాము 4 వరకూ, ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకూ మార్చడంతో వరి పైరుకు సక్రమంగా నీరందక ఎండిపోతున్నాయని పేర్కొంటున్నారు. మరోపక్క వర్షాధార పంటలైన కంది, వేరుశనగ, పప్పుశనగ పంటలు ఇప్పటికే పూర్తిగా ఎండు ముఖం పట్టాయి. అయితే బోరు బావుల కింద కూడా నీటి సరఫరా సరిగా అందక ముఖ్యంగా వరి పంట నీరు లేక ఎండిపోతున్నట్లు రైతుల వాపోతున్నారు. ఇకనైనా విద్యుత్ శాఖ అధికారులు నిరంతరాయంగా 9 గంటలు సరఫరా చేయాలని రైతులు కోరుతున్నారు.

సకాలంలో నీరందక ఎండుతున్న వరి పైరు

ప్రజా సమస్యల పరిష్కారానికే

'గడప గడపకూ' : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-కొత్తచెరువు రూరల్

ప్రజల వద్దకే వెళ్లి వారి సమస్యలు తెలుసుకొని పరిష్కరించేందుకే సిఎం జగన్ 'గడప గడపకూ మన ప్రభుత్వం' కార్యక్రమం ప్రవేశపెట్టారని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి తెలిపారు. ఎమ్మెల్యే శనివారం మండల పరిధిలోని మీర్జాపురం గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుని కొన్నింటిని అక్కడికక్కడే పరిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలు గుర్తించేందుకే ఈ కార్యక్రమం చేపట్టామని, ఎవరైనా తమ సమస్యలను నిర్భయంగా చెప్పుకోవచ్చునన్నారు. సిఎం జగన్ ప్రజా రంజక పాలన సాగిస్తున్నారని, ప్రజలు సుఖసంతోషాలతో ఉన్నారని, పార్టీలకు అతీతంగా ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో అధికారులు, వైసిపి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

వృద్ధురాలితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి

గ్రామీణ రహదారుల అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-కదిరిటౌన్

ప్రతి పంచాయతీలో కోటి రూపాయలకు తగ్గకుండా నిధులు ఖర్చు చేసి అనేక అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేశామని, రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేస్తామని ఎమ్మెల్యే సిద్ధారెడ్డి తెలిపారు. రూరల్ మండల పరిధిలోని పందలకుంట నుంచి ఆంజనేయస్వామి దేవస్థానం వరకూ రూ. 45 లక్షల వ్యయంతో చేపడుతున్న తారురోడ్డు నిర్మాణానికి శనివారం ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సిఎం జగన్ సహకారంతో నియోజకవర్గ వ్యాప్తంగా అనేక గ్రామాలకు రహదారులు ఏర్పాటు చేశామన్నారు. దాదాపు 135 గ్రామాలకు పైగా అప్రోచ్ రోడ్లు వేశామన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి సచివాలయం పరిధిలో ప్రజల వద్దకే పాలన తీసుకెళ్లేలా గ్రామ వార్డు సచివాలయాలు, ప్రతి సచివాలయ పరిధిలో రైతు భరోసా కేంద్రం ఏర్పాటు చేసిందన్నారు. 30 ఏళ్లలో జరగని అభివృద్ధి నాలుగున్నరేళ్లలో చేసి చూపించారాన్నారు. కార్యక్రమంలో వైసిపి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శిక్షణకు పొలతలవాండ్ల పల్లి సర్పంచి ఎంపిక

తలుపుల : నేషనల్ రిమోట్ సెన్సింగ్స్ సెంటర్ (ఎన్ఆర్ఎస్‌సి), ఇస్రో (ఐఎస్ఆర్ఒ) సంయుక్తంగా నిర్వహించిన శిక్షణకు మండల పరిధిలోని పొలతల వాండ్లపల్లి సర్పంచి లక్ష్మీదేవి ఎంపికయ్యారు. ఆమె హైదరాబాద్ ఎన్ఆర్ఎస్‌సిలో 5 రోజుల పాటు శిక్షణ పొందారు. ఈ శిక్షణ గ్రామ స్థాయిలో ప్రభుత్వ పథకాలు మరింత పటిష్టంగా అమలు చేయడానికి ఉపయోగపడుతుందని సూచించారు. వివిధ రాష్ట్రాలకు చెందిన గ్రామస్థాయి ప్రజా ప్రతినిధులు వివిధ శాఖలకు సంబంధించిన వారు శిక్షణకు ఎంపిక కావడం గమనార్హం. గ్రామస్థాయిలో మరింత నాణ్యమైన పనులు చేపట్టడానికి శిక్షణ ఉపయోగపడుతుందని సర్పంచి లక్ష్మీదేవి తెలిపారు. సర్పంచితో పాటు ఫౌండేషన్ ఫర్ ఎకలాజికల్ సెక్యూరిటీ సిబ్బంది సుభాషిని, శ్యామల, తదితరులు పాల్గొన్నారు. శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్లు ప్రదానం చేశారు.

సర్టిఫికెట్ అందుకుంటున్న సర్పంచి లక్ష్మీదేవి

సెల్‌ఫోన్ మెకానిక్‌ల ఆందోళన

ప్రజాశక్తి-హిందూపురం

పట్టణంలోని బిగ్-సి మొబైల్ షోరూంలో విధులు నిర్వహించే కొందరు యాజమాన్యానికి తెలియకుండా సెల్‌ఫోన్లు రిపేర్లు చేస్తూ పట్టణంలోని సెల్‌ఫోన్ మెకానిక్‌ల పొట్టకొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిని నిరసిస్తూ బిగ్-సి షోరూం ఎదుట శనివారం ప్లకార్డులు ప్రదర్శిస్తూ సెల్‌ఫోన్ మెకానిక్‌లు ఆందోళన చేపట్టారు. అక్కడి నుంచి ర్యాలీగా వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ వెళ్లి ఫిర్యాదు చేశారు. వీరి ఆందోళనకు సామాజిక సేవకులు ఉమర్ ఫారూఖ్ ఖాన్, సెల్ ఫోన్ అసోసియేషన్ అధ్యక్షులు ఇబ్రహీమ్, నూరుల్లా మద్దతు తెలిపారు. కార్యక్రమంలో సెల్‌ఫోన్ అసోసియేషన్ సభ్యులు వసీం, బద్రీనాథ్, మల్లి, వెంకటేష్, మోహన్, ముసవ్విర్, అలీం పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

రైలు ఢీకొని తల్లీకొడుకు మృతి

ప్రజాశక్తి-హిందూపురం

పట్టణ పరిధి లోని వీవర్స్ కాలనీ సమీపం లో శనివారం రైలు పట్టాలు దాటుతుండగా ప్రమాదవశాత్తు రైలు ఢీకొని తల్లీ కొడుకు మృతి చెందారు. వివరాలు.. వీవర్స్ కాలోనిలో బాబ్‌జాన్ భార్య బిడ్డలతో కలిసి నివాసం ఉంటు న్నాడు. భార్య నూర్‌ఫాతిమా(27), కొడుకు జైన్ అబ్దుల్‌ఖాన్(4)ను తీసుకొని కొటిపి రోడ్డు వైపు వెళ్లి తిరిగి ఇంటికి రావడానికి రైలు పట్టాలు దాటుతుండగా ఆ సమయంలో బెంగళూరు నుంచి హిందూపురం వైపు వస్తున్న ప్యాసింజర్ రైలు వేగంగా వచ్చి ఢీకొనడంతో ఇద్దరూ అక్కడికక్కడే మృతి చెందారు. విషయం తెలుసుకున్న రైల్వే ఎస్ఐ బాలాజీ నాయక్ సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలిం చారు. తహశీల్దార్ స్వర్ణలతకు సమాచారం ఇచ్చి ఆమె సమక్షంలో కేసు నమోదు చేసుకుని మృతదేహాలను స్థానిక జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

రైలు ఢీకొనడంతో మృతి చెందిన ఫాతిమా, అబ్దుల్‌ఖాన్

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

ప్రజాశక్తి-రొద్దం

మండల పరిధిలోని పెనుకొండ-పావగడ ప్రధాన రహదారిపై కర్నాటక సరిహద్దులో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. సానిపల్లి గ్రామానికి చెందిన ఈడిగ శ్రీరాములు పని నిమిత్తం సూపర్ ఎక్స్‌ఎల్‌పై పావగడకు వెళ్తుండగా పావగడ వైపు నుంచి పెనుకొండకు వెళ్తున్న పెనుకొండకు చెందిన టాటా ఏస్ ఎదురుగా రావడంతో అదుపుతప్పి ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో శ్రీరాములు తీవ్రంగా గాయపడడం తో పాటు కుడికాలు విరిగింది. టిడిపి నేత హరీష్ సంఘటనా స్థలానికి చేరుకుని 108కు సమాచారం ఇచ్చారు. విషయం తెలిసిన వెంటనే పోలీసులు అక్కడికి చేరుకొని పరిశీలించారు. శ్రీరాములును అంబులెన్స్‌లో పెనుకొండ ఆసుపత్రికి అక్కడి నుంచి బెంగళూరుకు తరలించినట్లు బంధువులు తెలిపారు.

సొసైటీ సిఇఒ మృతికి పలువురి సంతాపం

ప్రజాశక్తి-ముదిగుబ్బ

మండల పరిధిలోని మారాల సొసైటీ సిఇఒగా పని చేస్తున్న చింతకాయల ముని కుమార్(54) అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొం దుతూ శనివారం తెల్లవారుజామున మృతి చెందాడు. విషయం తెలిసిన వెంటనే వైసిపి మండల కన్వీనర్ సివి.నారాయణరెడ్డి ఆయన మృతికి సంతాపం తెలిపి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రభుత్వం తరపున అందే అన్ని సహాయ సహకారాలను అందిస్తామని భరోసా ఇచ్చారు. మునికుమార్ కుటుంబ సభ్యులను ముదిగుబ్బ, మారాల, రాళ్ల అనంతపురం సింగిల్ విండో అధ్యక్షులు భయపరెడ్డి, వెంకటరమణారెడ్డి, ఓబిరెడ్డి, సొసైటీ యూనియన్ నాయకులు హరిప్రసాద్, అంజి, ప్రతాప్, రామాంజి, నల్లమాడ, రాళ్ల అనంతపురం, ముదిగుబ్బ సొసైటీ సిఇఒలు పరామర్శించారు.

మునికుమార్(ఫైల్ ఫోటో)

వైసిపి పాలనలో విద్య, వైద్యానికి ప్రాధాన్యం

ప్రజాశక్తి-బత్తలపల్లి

సిఎం జగన్ విద్య, వైద్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని ఎంపిపి బగ్గిరి త్రివేణిరెడ్డి, వైసిపి మండల కన్వీనర్ మాదిరెడ్డి జయరామిరెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని రామాపురం గ్రామ సచివాలయంలో సర్పంచి బండి సరస్వతి అధ్యక్షతన 'జగనన్న ఆరోగ్య సురక్ష' వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో బండి వీరనారప్ప, రాంభూపాల్‌రెడ్డి, పెద్దయ్య, వైద్యాధికారులు డాక్టర్ గంగిరెడ్డి, డాక్టర్ రామకష్ణ, ఇఒఆర్‌డి దివాకర్, సిఎస్‌డిటి శారద, తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపిపి త్రివేణిరెడ్డి

గోరంట్ల రూరల్ : 'జగనన్న ఆరోగ్య సురక్ష' శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి, మండల ప్రత్యేకాధికారి విజయకుమార్ రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని మందలపల్లి-1 సచివాలయం పరిధిలో ఉన్న కస్తూరిబా గాంధీ గిరిజన బాలికల పాఠశాలలో నిర్వహించిన 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమంలో సర్పంచులు మందలపల్లి-1 ప్రమీలముసలిరెడ్డి, రమారంగానాయక్, ఎంపిటిసి నాగే నాయక్, ఎంపిడిఒ ఎం.రఘునాథ గుప్తా, విస్తరణ అధికారి సుధాకర్, మండల కో ఆప్షన్ అబ్దుల్ జబ్బార్, వైద్యులు సాయి సుప్రిత, సుదేశ్న రెడ్డి, విజయభారతి, వెంకటేశ్వర్లు, బషీర్ పాల్గొన్నారు.

లేపాక్షి : మండల పరిధిలోని సిరివరం గ్రామం జడ్పి హైస్కూల్ ఆవరణలో శనివారం 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని పన్నెండు పంచాయతీల్లో 20 రోజులుగా ప్రజలకు వైద్య సేవలు చేసి మందులు, కళ్లద్దాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి సుదర్శన్‌బాబు, ఎంపిడిఒ నరసింహనాయుడు, తహశీల్దార్ బాబు, ఇఒఆర్‌డి శివన్న, మండల కన్వీనర్ నారాయణస్వామి, జడ్పిటిసి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

జనసేన నాయకుడిపై దాడి పిరికిపంద చర్య

ధర్మవరం టౌన్ : నియోజకవర్గంలో శాంతి భద్రతలు క్షీణించాయనడానికి జనసేన నాయకుడిపై వైసిపి రౌడీమూకల దాడే నిదర్శనమని టిడిపి నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం రాత్రి వైసిపి రౌడీమూకల చేతిలో గాయపడిన జన సేన నాయకుడు రాజారెడ్డిని శనివారం టిడిపి నాయకులు పరామర్శించారు. వారు మాట్లాడుతూ ధర్మవరంలో శాంతిభద్రతలను కాపాడటంలో పోలీసులు నిర్లక్ష్యం వీడాలన్నారు. రాష్ట్రంలో, ధర్మవరం నియోజకవర్గంలో రౌడీరాజ్యం నడుస్తోందని ఆరోపించారు. ప్రతిపక్షపార్టీ నాయకులపై దాడులు జరిపి భయభ్రాంతులకు గురిచేసి ఎన్నికల్లో లబ్ధి పొందాలనుకోవడం వారి అవివేకమన్నారు. రాజారెడ్డిపై దాడి చేసిన వారిని తక్షణమే అరెస్టు చేయాలనిడిమాండ్ చేశారు. పరామర్శించిన వారిలో నాయకులు ఫణి కుమార్, పురుషోత్తంగౌడ్, అంబటి సనత్, నాగూర్‌హుస్సేన్, రామకృష్ణ, పరిశే సుధాకర్ కొత్తపేట ఆది, గోసల శ్రీరాములు, కేశగాళ్ల శీన, కుళ్లాయప్ప, మహేశ్, నాగేంద్ర ఉన్నారు.

తరుముకొస్తున్న కరువు

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

ఉమ్మడి అనంతపురం జిల్లాలో మరోమారు కరువు తరుముకొస్తోంది. మూడేళ్లుగా వర్షాలు పడుతుండటంతో జిల్లాలో ఎక్కడ చూసిన పచ్చదనం కనిపిస్తూ వచ్చింది. 2018లో 328 మిల్లీమీటర్లు మాత్రమే వర్షపాతం నమోదైంది. ఆ తర్వాత నుంచి వరుసగా వర్షాలు సాధారణం కంటే ఎక్కువగానే నమోదవుతూ వచ్చాయి. అయితే ఈ ఏడాది మాత్రం పరిస్థితులు అందుకు భిన్నంగా కనిపిస్తున్నాయి. వర్షాభావం జూన్ నుంచే కొనసాగుతూ వస్తోంది. అనంతపురం జిల్లాలో 25 మండలాల్లో వర్షాభావం నెలకొంది. ఇప్పటి వరకూ ఈ జిల్లా పరిధిలో 399 మిల్లీమీటర్లు సాధారణ వర్షపాతం కురవాల్సి ఉండగా 253 మిల్లీమీటర్లు మాత్రమే పడింది. 36 శాతం వర్షపాతం లోటు ఈ జిల్లాలో నమోదైంది. అదే సత్యసాయి జిల్లాలో 22 మండలాల్లో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. ఇందులో నాలుగు మండలాల్లో తీవ్ర వర్షాభావం కనిపిస్తోంది. సత్యసాయి జిల్లాలో 33 శాతం వర్షపాతం లోటుంది. సత్యసాయి జిల్లాలో 446 మిల్లీమీటర్లు సాధారణ వర్షపాతం నమోదవ్వాల్సి ఉండగా 298 మిల్లీమీర్లు నమోదైంది. ఈ వర్షాభావానికి తోడు ఎగువనున్న తుంగభద్ర, శ్రీశైలం జలాశాయాల్లోనూ నీటి మట్టం పడిపోతుండటంతో హంద్రీనీవా ఇప్పటికే నీటి సరఫరా ఉండటం లేదు. తుంగభద్ర వచ్చే నెల 10వ తేదీతో బంద్ కానున్నాయి. ఈ నేపథ్యంలో ఆయకట్టు రైతుల్లోన్లూ ఆందోళన నెలకొంది. ఇప్పటికే హంద్రీనీవా, మిడ్‌పెన్నార్ ఉత్తర కాలువ కిందనున్న మిరప పంట ఎండిపోతోంది. దీన్ని రక్షించుకునేందుకు రైతులు అనేక రకాలు ఇబ్బందులు పడుతున్నారు. ట్యాంకర్లతో నీళ్లను తోడి రక్షించుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఇక మెట్ట రైతుల పరిస్థితులు వేరే చెప్పనక్కర్లేదు. వేరుశనగ పంటను నూర్పిడి చేయడానికి కూడా నేలలో తేమ లేక ఇబ్బందులు పడుతున్నారు. ఇలా మెట్ట, ఆయకట్టు రైతులు ఇద్దరూ ఇబ్బందులు పడుతున్నారు. రాబోయే రోజుల్లో ఇది మరింత తీవ్రమయ్యే అవకాశాలున్నాయన్న ఆందోళన సర్వత్రా వ్యక్తమవుతోంది. దీనిపై టిడిపి, సిపిఎం, సిపిఐ నాయకులు క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులను ఆదుకోవాలన్న డిమాండ్‌ను వినిపిస్తున్నాయి. ఖరీఫ్ పంటలు మొత్తం దెబ్బతినే సూచనలు ఉన్నాయంటున్నారు. పాలకులు వెంటనే తేరుకుని పంటలను రక్షించేందుకున్న మార్గాలను అన్వేషించాలని సూచిస్తున్నాయి. కానీ అధికారపార్టీకి ఇవేవి పట్టనట్టు కనిపిస్తోంది. ఈవారంలో జిల్లా ఇన్‌ఛార్జి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి జిల్లా పర్యటనకు వచ్చిన సందర్భంగా కరువు పరిస్థితులపై ఏమైనా సమీక్ష జరుపుతారని అందరూ భావించారు. అయితే ఆయన ఈ సమీక్ష కంటే రాజకీయ సమీక్షకే ప్రాధాన్యత ఇచ్చారన్న విమర్శలు వినిపించాయి. కేవలం ఈనెల 26న ఉంచి ఆ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టబోయే సామాజిక బస్సుయాత్రపై సమీక్ష చేసి వెళ్లిపోయారు. ఒకవైపు తాగునీటి సమస్య, మరోవైపు సాగునీటి సమస్య కళ్ల ముందు కనిపిస్తున్నా... వీటిపై ఏ మాత్రం దృష్టి సారించకపోగా రాజకీయ అంశాలకే అధిక ప్రాధాన్యతనివ్వడం అనేక విమర్శలకు సైతం తావిస్తోంది. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ఎపి పండ్లతోటల రైతు సంఘం ఆధ్వర్యంలో తాడిపత్రిలో రాష్ట్ర స్థాయి సదస్సు జరిగింది. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో కరువులో రైతులను ఆదుకోవాల్సిన అంశాలు ఈ సదస్సులో చర్చకు వచ్చాయి. భూగర్భ జలాలు కూడా వేగంగా పడిపోతుండటంతో బోరుబావుల్లో నీరు ఇంకిపో మార్చినాటికి ఉద్యానవన పంటలకు పెద్దదెబ్బ పడబోతోందనిసంఘం నాయకులు చెప్పారు. ఈ రైతులను ఆదుకునే దిశగా ప్రభుత్వం దృష్టి సారించాలని కోరారు.